## భగీరథ మహర్షికి కలెక్టర్ ఘన నివాళి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 24 ఏప్రిల్, 2026 | పేజీలు :08


# పిల్లల ఎదుగుదలను నిరంతరం పరిశీలించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** పిల్లల ఎదుగుదలను నిరంతరం పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్వైజర్లు క్రమం తప్పకుండా సందర్శించాలని, నమోదు చేసిన ప్రతి చిన్నారి హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాజరు మెరుగుపరచడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ, పోషణ స్థాయిని మెరుగుపరచాలని సూచించారు. ఇండస్ట్రియల్ ప్రాంతాలు, ఇటుక భట్టీలు (బ్రిక్ కిల్న్‌లు) వంటి ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లల వివరాలను సేకరించాలని, ఆ ప్రాంతాల్లో పిల్లలకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి పరిశ్రమల ద్వారా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లల సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ముఖ్యంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 పై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ కేసులు అధికారుల దృష్టికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ రేషన్ బియ్యం రవాణా..
# నియంత్రణలో విఫలం?



**ప్రజాపక్షం/సిర్పూర్-టి:** సిర్పూర్‌టి ప్రాంతంలో అక్రమ రేషన్ బియ్యం రవాణా రోజురోజుకూ పెరుగుతూ సరిహద్దులు దాటుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ రాయితీతో పేదలకు అందించాల్సిన పిడిఎస్ బియ్యాన్ని అక్రమార్కులు పక్కదారి పట్టిస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతిరోజూ రైల్వే మార్గం ద్వారా భారీ మొత్తంలో బియ్యం రవాణా జరుగుతున్నా అధికారులు నియంత్రించడంలో విఫలమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం సిర్పూర్‌టి మండలం నుంచి రైలు ద్వారా రోజుకు 80 నుండి 100 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా తరలుతోంది. రాత్రి సమయాల్లోనే కాకుండా పట్టపగలు కూడా ఈ దందా కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున రవాణా జరుగుతున్నా తనిఖీల్లో మాత్రం స్వల్ప పరిమాణంలోనే బియ్యం పట్టుబడటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల రాకపై సమాచారం ముందే లీక్ అవుతోందా లేదా వారి నిర్లక్ష్యం వల్లనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అక్రమ రవాణా కారణంగా నిజమైన పేదలకు అందాల్సిన రేషన్ సరఫరాపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి సరిహద్దుల వద్ద తనిఖీలు కట్టుదిట్టం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా చూడాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## తుమ్మడేటి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి
# ఎందుకు ఉపక్రమించలేదు: జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్బంధానికి కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పూనుకున్నప్పటికీ ఏ టి సి ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా కెసిఆర్ ను దోషిగా ఎత్తిచూపాలని ప్రయత్నం చేసిన దీనిపై ఎలాంటి చర్యలు తీసుకునే విధంగా లేదని హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జీవన్ రెడ్డి లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి తుమ్మడేటి వద్ద 148 మీటర్ల ఎత్తుగల ప్రాజెక్టు నిర్మాణంకు ఒప్పందం కుదుర్చుకుంటూ దిగువన మేడిగడ్డ వద్ద 100 మీటర్ల ఎత్తుతో 300 టీఎంసీలకు పైన ప్రాణహితకు తోడుగా గోదావరి జలాల సంఘమం కలిస్తే మానేరు జలాలు కలిసే అవకాశం ఉందని నీటి లభ్యత పుష్కలంగా ఉందని మేడిగడ్డ వద్ద బ్యారేజ్ని నిర్మాణం చేయడంతో రెండు లిఫ్టులు అదనంగా భారం పడ్డ కానీ రాష్ట్రాన్ని సస్య శ్యామల చేసే విధంగా 37 లక్షల ఎకరాల సాగు కు నీటి లభ్యత, తాగునీటికి, పరిశ్రమల అవసరాలకు మేడిగడ్డ బ్యారేజ్ తో భవిష్యత్తు తరాలకు నీటిని అందించవచ్చని దూరదృష్టితో కెసిఆర్ భావించారన్నారు. నది జలాలను వినియోగంలోకి తీసుకొచ్చి నాలుగు పంటలు పండించుకోవచ్చునీ భావించిన నేత కెసిఆర్ అన్నారు. జాతీయ వనరులకు అనుగుణంగా ఏ ప్రాజెక్టు నిర్మాణానికైనా కావలసిన అనుమతులు ఉంటేనే ఫైనాన్స్ చేస్తారని, పవర్ ఫైనాన్స్ కమిషన్ తో రుణం పొందామంటే నిర్మాణానికి కావలసిన అన్ని రకాల అనుమతులు ఉన్నట్టే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే కేవలం అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ నే కాదని ఎల్లంపల్లి, నంది మేడారం, మధ్య మానేరు,ఎల్ ఎం డి, వరద కాలువ, మల్లన్న సాగర్, రంగనాయకుల సాగర్, కొండపోచమ్మ ఇందులో ఎన్నో రకాల కాంపోనెంట్స్ ఉన్నాయని అన్నారు. వీటన్నింటిలలో మేడిగడ్డ ఒక కాంపోనెంట్ అన్నారు. మేడిగడ్డ నిర్మాణానికి అయిన వ్యయం 4వేల కోట్లు అయితే అందులో రెండు పిల్లర్ లు సాంకేతికంగా సమస్య ఉత్పన్నం అవడంతో పగుళ్లు వచ్చాయని దీన్ని మరమ్మతు చేయాలంటే కేవలం 400 కోట్లతో మరమ్మతు చేయొచ్చని, మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం చేసిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థ ఎల్. అండ్.టి నిర్మాణం చేసిందని ఎల్ అండ్ టి ప్రైవేట్ సంస్థ కాదని పబ్లిక్ అండర్ కంపెనీ అన్నారు. సాంకేతికంగా అన్ని అనుమతులు చూసుకుని టెండర్ వేస్తుందని అన్నారు. డిఫెక్ట్ దయాబెటిక్ పీరియడ్ వాళ్లపైనే ఉంటుందనీ ఈ 400 కోట్లు కూడా భరించే బాధ్యత వాళ్లపైనే ఉందని అన్నారు. ఇవన్నీ అవకాశాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్న మూడు బడ్జెట్ లు ఆమోదం పొందిన తుమ్మడేటి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి ఎందుకు ఉపక్రమించలేదని ప్రశ్నించారు. ఇది మీ వైఫల్యానికి, అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి, పట్టణ అధ్యక్షులు చక్రపాణి, గూడూరి ప్రవీణ్, అరుణ రాఘవరెడ్డి, సిద్ధం వేణు, దార్ల సందీప్, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారీ పుస్తక ప్రదర్శన..



ప్రజాపక్షం /ఎల్లారెడ్డిపేట : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట లో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట పాఠశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

**ముఖ్య విశేషాలు: పుస్తక ప్రదర్శన:** పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ పుస్తక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఇందులో కథల పుస్తకాలు, విజ్ఞాన కోశాలు, ప్రముఖుల జీవిత చరిత్రలు మరియు వైజ్ఞానిక గ్రంథాలను ప్రదర్శించారు. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. సామూహిక పఠన **కార్యక్రమం:** అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఒక గంట పాటు సామూహిక పఠన కార్యక్రమం చేపట్టారు.**పోటీలు:** దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజా పక్షం/సుల్తానాబాద్: ప్రతి ఒక్కరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. గురువారం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కాట్నపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.గ్రామాల్లో కుటుంబ తగాదాలు,ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. అనంతరం ఇటుక బట్టీలో మృతి చెందిన బాలిక కుటుంబానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోద్నాల రవీందర్, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు బోయిని భూమయ్య,సామల రాజేంద్ర ప్రసాద్, ఎంపీవో మౌనిక,గ్రామ కార్యదర్శి రమేష్, జీపీవో దివ్య, ఉప సర్పంచ్ దాసరి రాయమల్లు, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోదిని టెర్రరిస్ట్ అనడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరుతనానికి నిదర్శనం

ప్రజాపక్షం/సుల్తానాబాద్:నరేంద్ర మోదీ పై మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్లికార్జున ఖర్గే దిష్టి బొమ్మ దహనానికి యత్నించారు.ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన టెర్రరిస్ట్ అనే వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని,ఇవి ఆయన అజ్ఞానానికి,దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, కోశాధికారి రాజేంద్రప్రసాద్ తీవ్రంగా ఖండించారు. వయసు పెరిగే కొద్ది విజ్ఞత పెరగాలి కానీ ఖర్గే మాటల్లో వివేకం లోపించిందని, 140 కోట్ల మంది ప్రజల ఆశీర్వాదంతో వరుసగా మూడోసారి పీఠాన్ని అధిరోహించిన ప్రధానిని అవమానించడం అంటే ప్రజా తీర్పును కాలితో తన్నడమేనని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అభివృద్ధి అజెండాపై పోటీ పడలేక, ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, జీ20 సదస్సు, చంద్రయాన్ వంటి చారిత్రక ఘనతలను జీర్ణించుకోలేని కాంగ్రెస్, నిరాశా నిస్పృహలతో ఇలాంటి వ్యక్తిగత దూషణలకు దిగజారిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము తిరుపతి యాదవ్,బీజేపీ నాయకులు కందునూరి కుమార్,మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, బండారి లత,చిట్లవేణి సదయ్య,వీరగోని కిరణ్ గౌడ్,వలస సాయి కిరణ్,సుబ్బని సురేష్ పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి



ప్రజాపక్షం/వేములవాడ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి, మల్లారం, వేములవాడ పట్టణంలోని బాలా నగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

**ధాన్యం ఎప్పటికప్పుడు దింపుకోవాలి..**


ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దింపుకోవాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు. మర్రిపల్లిలోని మణికంఠ ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ లు, వేములవాడ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.

## శాతవాహనలో ఆంగ్లబాషా దినోత్సవం



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:శాతావాహన విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగంలో ప్రఖ్యాత రచయిత షేక్స్పియర్ జన్మదినోత్సవ్నా పురస్కరించుకుని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షతన వహించిన విభాగాధిపతి డాక్టర్ విజయప్రకాష్ మాట్లాడారు. ఆంగ్ల విభాగం తరపున బాషా దినోత్సవం జరుపుకోవడం చాలా ఆవశ్యకరమని విలియం షేక్స్పియర్ 16వ శతాబ్దం నుంచి ఇప్పటి వరకు తన సాహిత్యంతో ప్రభావితం చేశారన్నారు. ఆంగ్ల బాషలో దాదాపు 2 వేల కొత్త పదాలను కనుగొన్నారని, ఆయన రచనలు సమాజంలోని అన్ని రకాల గుణగణాలను తెలియజేశారని, ఆయన ఉపయోగించిన బాషను, ప్రత్యేకమైన పదాలుగా విరివిగా ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆంగ్ల బాష ప్రపంచంలోనే ఒక ప్రముఖమైన బాషగా అవతరించిందని , దాదాపు రెండు బిలియన్ల మంది ఇంగ్లీష్ బాషను మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. గౌరవ అతిధి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి, ఆంగ్ల విభాగ అధ్యాపకులు డాక్టర్ జోస్టిన్, హరికృష్ణ, ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

## యశోదలో కిడ్నీ మార్పిడికి అత్యాధునిక చికిత్స



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం. అయితే యశోద హాస్పిటల్ బృందం బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు సైతం విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి , వారు ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయంలో విజయం సాధించామని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జశ్వంత్ చల్లా తెలిపారు. గురువారం కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం అనేది కేవలం తాత్కాఇక ఉపశమనం మాత్రమేనన్నారు. కానీ కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని, తమ బృందం సాధించిన ఈ 346 ట్రాన్స్ ప్లాంట్లు కేవలం సంఖ్య మాత్రమే కాదని, 346 కుటుంబాల్లో నిండిన వెలుగులు అని, రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే నని అవగాహన ప్రజల్లో పెరగాలన్నారు. యశోధ హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ ఎదుగు తోందని పేర్కొన్నారు. బృందం ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించామని తెలిపారు. డయాబెటిస్ మొదటిసారి నిర్ధారణ జరిగినప్పటి నుంచి ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రియాటిన్, మూత్ర పరీక్షలు చేసుకోవాలని తద్వారా కిడ్నీల ఆరోగ్యస్థితి తెలుసుకోవచ్చిన తెలిపారు. వయోభారంతో సంబంధం లేకుండా చికిత్స , శస్త్ర చికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోధ వైద్యులు నిరూపించారని తెలిపారు. 60 ఏళ్ల పైబడిన వృద్ధులలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించారని, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకున్నామని హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు కాకతీయ స్మార్ట్ కిడ్స్ విద్యార్థి ఎంపిక



ప్రజాపక్షం/ కరీంనగర్ టౌన్:కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఆదిత్య సాయి అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల కరెస్పాండెంట్ క్రాంతి కుమార్ తెలిపారు. వచ్చే నెల మే 28 నుంచి జూన్ 1 వ తేదీ వరకు నేపాల్ దేశంలో నిర్వహించనున్న అంతర్జాతీయ కరాటే పోటీలలో ఆదిత్య సాయి అండర్ (14) , 35 కిలోల విభాగంలో కటా, కుమితే విభాగాలలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశానికి ప్రతిష్ఠ తీసుకురావాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారుడు ఆదిత్య సాయితో పాటు కోచ్ ప్రసన్న ను పాఠశాల కరెస్పాండెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ అర్చన అభినందించారు.

## విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న 'స్కౌట్ అండ్ గైడ్స్'

ప్రజాపక్షం/వీర్నపల్లి:విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న భారత 'స్కౌట్ అండ్ గైడ్స్' ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం దీక్ష స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తహసీల్దార్ నారాయణరెడ్డి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్కౌట్ గ్రూప్, ఝాన్సీ లక్ష్మీ బాయి గైడ్ కంపెనీకి చెందిన విద్యార్థులకు స్కార్ఫ్‌లు, క్యాప్‌లు ప్రదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో స్కౌట్ అండ్ గైడ్స్ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ మల్లారపు ప్రతాప్ కుమార్, గైడ్ కెప్టెన్ ఎన్ సరిత జోయ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం / చందుర్తి : వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు జన్మదిన వేడుకలు మండల కేంద్రం లోని బస్టాండు ఆవరణ లో మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు.చల్మెడ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కోసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాపక్షం /ముస్తాబాద్ : తెర్లుమద్ది గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ వార్డులో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ నూతన పాలక వర్గం బాధ్యతలు స్వీకరించిన తరువాత కాలనీ వాసులు తమ సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు పరస్పరం చర్చించి, దాదాపు 150 మీటర్ల మేర ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ చర్యతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ పాలక వర్గాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ, ఉప సర్పంచ్ మామిండ్ల కానుకవ్వ, అంతడుపుల దేవయ్య, కొమ్మెట రాజలింగం, కొండం విష్ణు, గోక దివ్యస్వామి పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డికి సన్మానం..

ప్రజాపక్షం/ ఎల్లారెడ్డిపేట : మండలంలోని గుండారం గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదిది రాజేందర్ ఆధ్వర్యంలో వంగ గిరిధర్ రెడ్డికి సన్మానం చేసిన గ్రామస్తులు గ్రామ సర్పంచి గ్రామ కాంగ్రెస్ నాయకులు తిరుపతి ఉప సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం పాఠశాలలోనే విద్యార్థులకు సరైన విద్య అందుతుందని కుస్తాపూర్ గ్రామ సర్పంచ్ జెల్లా రాజేశ్వర్ అన్నారు. ఈ మేరకు గురువారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని పిన్నింట ప్రచారం చేసి తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరి కేల మహిపాల్, పంచాయతీ కార్యదర్శి మురళి, పాలకవర్గ సభ్యులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిది



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో జస్టిస్ పిసి గోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంప పెట్టు లాంటిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ కుతంత్రాలు హైకోర్టు తీర్పుతో బయటపడ్డాయని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,హరీష్ రావు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేశారని రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి కమిషన్ వేసినప్పటికీ హైకోర్టు తీర్పు తో ప్రభుత్వ కుట్రలు తేటతెల్లమయ్యాయన్నారు. ఇటు రాష్ట్ర ప్రజలను రైతాంగాన్ని అన్ని విధాలుగా అబద్ధపు హామీలతో మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం ఎదురవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ లక్ష్మణ్,మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, నాయకులు ఆదిరెడ్డి శరత్ , తోట రాజారెడ్డి, జవహర్లాల్, లింగస్వామి గౌడ్, బైరి రవికుమార్, ముష్కరి రమేష్, భూమారెడ్డి, లక్ష్మణ్, కొంపల్లి రాజు, రాకేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడాఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. మహానీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారిణి సునీత, కలెక్టరేట్ ఏవో కిషన్, తదితరులు ఉన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యం రైతుల కష్టాలపై ఎమ్మెల్యే ఆగ్రహం



**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రారంభమైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పూర్తిస్థాయి కొనుగోళ్లు జరగకపోవడంతో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఆయన, యార్డు మొత్తం మక్కల రాశులతో నిండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేవలం మూడు కాంటలతో తూకం వేయడం వల్ల కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయని, మార్క్‌ఫెడ్ డీఎంకు ఫోన్‌లో ఎమ్మెల్యే వివరించారు. దీనిపై స్పందించిన డీఎం అదనంగా కాంటలు, హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఆలస్యంగా కేంద్రాలు ప్రారంభం కావడంతో రైతులు ఇప్పటికే తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మరింత నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ వరప్రసాద్, ఏవో ఆకు రాజ్ కుమార్, స్థానిక సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు నల్ల రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దశరథ రెడ్డి, నాయకులు ఏలేటి చిన్నారెడ్డి, మామిడి సురేష్ రెడ్డి,గూడ రామ్ రెడ్డి, జిల్లాల పవన్, పుప్పాల నరసయ్య,జెడి సుమన్,రేబ్బటి రాజేందర్, గుంటి దేవయ్య, సుంకెం రాజశేఖర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఏప్రిల్ 23మెట్‌పల్లి పట్టణాల్లో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. గురువారం ఆయన సమ్మెలో పాల్గొంటున్న కార్మికులను కలిసి వారి ఆందోళనకు ఐక్యత మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటాలు దాటుతున్నాయని, కానీ చేతలు మాత్రం గడప కూడా దాటడం లేదని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి జీవో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అపాయింట్మెంట్ ఇస్తే ఆ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కార్మికుల సమస్యలపై కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. జీవో గెజెట్ ఉన్నప్పటికీ అపాయింట్మెంట్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి వద్ద సమయం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.అలాగే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ, నిరసనలు వ్యక్తం చేస్తున్న కార్మికులపై కేసులు నమోదు చేయడం, ధర్నా చేస్తున్న వారికి టెంట్లు ఏర్పాటు చేయనివ్వకపోవడం అన్యాయమని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు 100 శాతం న్యాయం జరిగే వరకు తాను వారి పక్షాన పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండలంలోని నామాపూర్,ల్యాగలమర్రి, రాంభద్రునిపల్లి గ్రామాల్లో ఐకెపి (IKP) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహశీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చిర్ర రజిత రమణాకర్, వెల్కటూరి రవి, కాశవేణి కుమార్, ఉప సర్పంచులు విష్ణు, పుప్పాల అంజి, ఎద్దు కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్,లింగంపల్లి మహేష్,అంజా నాయక్, ఐకెపి సీసీలు తిరుపతి,స్వామి, శశి కుమార్, కాంగ్రెస్ నాయకులు సంధి మల్లారెడ్డి, ముదుగంటి పవన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కల్లేపల్లి రాజు, మారం కొమురయ్య, మందపల్లి అంజయ్య, మల్లారెడ్డి, ఐలేని వంశీధర్ రావు,పులి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అగ్రగామిగా నిలుస్తున్న ఈ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత ప్రస్థానానికి పునాది గాఅక్షర పాఠశాల పనిచేస్తుందని పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే అనేది కేవలం ఒక తరగతి పూర్తి చేయడం కాదని, అది విద్యార్థుల జీవితంలో ఒక ఉన్నతమైన ప్రయాణానికి ఆరంభమని పేర్కొన్నారు.అక్షర పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని, డాక్టర్లు, ఇంజనీర్లుగా,వివిధ రంగాల్లో రాణిస్తూ పాఠశాల పేరును నిలబెడుతున్నారని ఆయన గర్వంగా తెలిపారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా,విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.కొల్వాయి గ్రామంలోని ఈ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రాజీ పడకుండా పనిచేస్తోంది. ఆధునిక బోధనా పద్ధతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల పట్ల కరస్పాండెంట్ మారుతికి ఉన్న అంకితభావం కారణంగానే అక్షర హై స్కూల్ నేడు మండలంలోనే అత్యుత్తమ పాఠశాలగా గుర్తింపు పొందిందని తెలిపారు పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు అక్షర హై స్కూల్ విద్యా ప్రమాణాలకు నిలువుటద్దం అని తెలిపారు. తమ పిల్లలను ఇంత గొప్పగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని, కరస్పాండెంట్ మారుతి ని వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## దివ్యాంగురాలకి స్కూటీ అందజేత

**ప్రజాపక్షం /ధర్మపురి/పెగడపల్లి :** కష్టాల్లో ఉండి అన్న అని ఆశ్రయించిన దివ్యాంగురాలికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అండగా నిలిచారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామపూర్ గ్రామానికి చెందిన జొన్నల శిరీష దివ్యాంగురాలు. కుటుంబ పోషణ నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న శిరీషకు,ప్రతిరోజూ ప్రయాణం చేయడం భారంగా మారింది. ఈ క్రమంలో ఇటీవల ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ కలిసిన శిరీష,తన ఇబ్బందులను వివరించారు.ఆమె కష్టాలను విన్న వెంటనే స్పందించిన మంత్రి, ప్రభుత్వ శాఖ ద్వారా స్కూటీని మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి ఆదేశాలతో గురువారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో శిరీషకు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ తన విన్నపాన్ని మన్నించి తక్షణమే స్కూటీని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న అన్నలా మంత్రి ఆదుకోవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## మెట్‌పల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సాధారణ సమావేశం



**ప్రజాపక్షం /మెట్‌పలి:** మెట్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మొత్తం 47 అంశాలను అజెండాలో చేర్చగా,వాటిని కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ, ప్రస్తుత ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని అన్ని వార్డుల్లో నీటి కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వీధి దీపాల సమస్యను త్వరగా పరిష్కరించడంతో పాటు పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, సభ్యులు సూచించిన ప్రతి అంశంపై దృష్టి సారించి, సమస్యలను దశలవారీగా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, పట్టణంలోని 26 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి హెచ్.ఎం. స్పందన, డి.ఈ.ఈ నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి ,టి.పి.ఓ రాజేంద్రప్రసాద్, ఆర్.ఓ. మిర్జా అజ్మతుల్లా బేగ్, జె.ఎ.ఓ రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా చేతన్ నితిన్

**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా చేతన్ నితిన్ ను నియమిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారంజగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా చేతన్ నితిన్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్,కలెక్టర్ సత్య ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేశారు.చేతన్ నితిన్ 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో జనగామ ఏఎస్పి గా విధులు నిర్వర్తించారు.

## మృతదేహాన్ని తీసుకురావడానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన అధికారులు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెప్పాల నాగయ్య దుబాయ్‌లో హార్ట్ ఎటాక్‌తో మృతి చెందడం విషాదాన్ని కలిగించింది. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ భాష శ్రవణ్ కు కుటుంబ సభ్యులు తెలుపగా స్థానిక నాయకులు సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ దృష్టికి తెచ్చాడు. దీంతో మనోజ్ గంగుల మురళీధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అధికారులు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి తిమ్మాపూర్ గ్రామం వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశారు.తక్కువ సమయంలో సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శనగ రైతులు ఆందోళన చెందవద్దు

కంది శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మావల:** పంట కొనుగోళ్ల విషయంలో శనగ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, త్వరలోనే మిగిలిన పంటనంతా కొనుగోలు చేస్తామని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాల వల్ల కొనుగోలు ప్రక్రియలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, ప్రస్తుత పరిస్థితిని రైతులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ విషయమై తాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడినట్లు కంది శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. త్వరలోనే శనగ కొనుగోళ్లు తిరిగి వేగవంతం అవుతాయని మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రైతులు అనవసరపు ఆందోళనలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ఆత్మ కమిటి చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిటి,సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు, సీసీరోడ్ల నిర్మాణానికి జుక్కల్ మ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. మండలంలోని వడ్డేపల్లి పాపేశ్వర ఆలయం నుండి నల్లగుట్టతాండా వరకు షెడ్యుల్ ట్రైబ్ స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా వచ్చిన నిధులతో చేపడుతున్న రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన షాదీముభారక్, కళ్యాణలక్ష్మీ పథకాల లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జయమని బాధ్యతల స్వీకారం

**ప్రజాపక్షం / సిర్పూర్-టి :** సిర్పూర్‌టి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా జయమని గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది ఆమెకు హృదయపూర్వక స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం జయమని మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. కళాశాల పురోభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అధ్యాపకులు సిహెచ్ తిరుపతి, ఎంఏ అసిఫ్, బి తిరుపతి, యాకుబ్ పాషా పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు ఉపయోగించుకోవాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** ప్రొఫెసర్ జయశంకర్ 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా తేజాపూర్ ప్రభుత్వ పాఠశా ల అభివృద్ధిని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాంక్షించి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని గ్రామస్తులను కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాణిలత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాంలు, మినరల్ వాటర్ వంటి అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. తేజాపూర్ పాఠశాల అన్ని సౌకర్యాలతో ముందంజలో ఉందని, గ్రామస్థులు ఈ



అవకాశాన్ని ఉపయోగించుకొని తమ పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎనిమిది మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ హై స్కూల్‌లో నూతనంగా ప్రవేశం పొందినట్లు ఆమె వెల్లడించారు. పాఠశాల సిబ్బంది పనితీరును ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు. అలాగే వేసవి తీవ్రత దృష్ట్యా పిల్లలను వడదెబ్బ నుండి కాపాడుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామ సర్పంచ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాసవీ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయం

**ప్రజాపక్షం/ఆదిలాబాద్అర్బన్:** వాసవీ కన్యకా పరమేశ్వరి జన్మోత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయిస్తూ జీవో జారీ చేయడం పట్ల ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. అనంతరం కంది శ్రీనివాస్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి జన్మోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణయించడం ఆర్యవైశ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఉందని



పేర్కొన్నారు. అనంతరం ఆర్యవైశ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేశ్వర్, లోక ప్రవీణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌ను కలిసిన టిఎన్‌జిఒ నాయకులు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్అర్బన్:** జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిత్రును ఆదిలాబాద్ జిల్లా టీఎన్జీఓ యూనియన్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా ఆర్డీఓపి జగదీశ్వర్‌రావు, అసిస్టెంట్ ట్రెజరీ పీ.వి. రమణలను కూడా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, కేంద్ర సభ్యులు తిరుమల రెడ్డి, జిల్లా సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, ఎస్.రాజే



శ్వర్, అదిప నారాయణ, రవి, రూరల్ తాలూకా అధ్యక్షులు అసురి ప్రవీణ్, అర్బన్ కార్యదర్శి కె. అరుణ్‌కుమార్, సభ్యులు దుర్గయ్య, సోహైల్, శ్రీనివాస్, నవీన్ కుమార్, కలీం, అఖిల్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ పక్షోత్సవాలు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అంగన్‌వాడి కేంద్రాలలో 8వ జాతీయ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్ తెలిపారు. గురువారం జాతీయ పక్షోత్సవాలలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భస్థ దశ నుండి బిడ్డకి రెండు సంవత్సరాల వయస్సు అత్యంత కీలక సమయం కాగా సరైన పోషకాహారం ఇస్తే బిడ్డ శారీరక, మానసిక అభివృద్ధి సాధిస్తారని అన్నారు. ముఖ్యంగా చిన్నారులను మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉంచుతూ అటపాటలతో చిన్నారులతో ముచ్చటించారు. అలాగే జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచుతూ ఇంట్లోని అహార



పదార్థాలు తినేలా అలావటు చేయించాలని అన్నారు. అనంతరం గర్భిణి మహిళలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన , అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.చిన్నారులకు పట్టాలు కూడా అందించారు. ఇంచార్జి సిడిపిఓ చందన, సూపర్‌వైజర్ సరిత, డిపిఎ శ్యామల, అంగన్‌వాడి ఉపాధ్యాయురాళ్ళు, ఆయాలు పాల్గొన్నారు.

# ఎస్‌ఐ సుబ్బారావుకు మంగి గ్రామస్తుల సన్మానం

**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యాణి మండల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావును గురువారం మంగి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగి సర్పంచ్ రాయిసిడం వినోద్ ఆధ్వర్యంలో ఎస్‌ఐను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామస్తులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, అతి వేగం ప్రమాదకరమని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు మార్గమని తెలిపారు. కోట్నాక రాంషా, మాడవి శ్రీనివాస్, రాంబాబు, వెంకటేష్, మోతిరామ్ పాల్గొన్నారు.

# యువత సామాజిక సేవలో ముందుండాలి

దారవేణి రాఘవేంద్ర



**ప్రజాపక్షం/తలమడుగు:** యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని తాంసి మండల బీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు దారవేణి రాఘవేంద్ర పిలుపునిచ్చారు. తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో గల వృద్ధాశ్రమంలో తన తండ్రి నర్సయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా తన తండ్రి స్మారకార్థం ఈ ఆశ్రమంలో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆదరణ కోల్పోయిన వృద్ధులకు, నిరాశ్రయులకు, అనాథలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేష్, పెంటన్న, సాయి, సతీష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పీచరా గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని పీచరా గ్రామంలో అభివృద్ధి పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. సుమారు రూ.3లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం, పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్నిఇ వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికై నిరంతరం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ప్రమాదంలో ఒకరి మృతి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** ద్విచక్ర వాహనం ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం ఆరేల్లి గ్రామానికి చెందిన గేడెం జ్యోతిరామ్(45) ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో, బుగ్గారం హాస్టల్‌లో చదువుతున్న తన కూతురు చారులతను ఇంటికి తీసుకువెళ్లేందుకు జ్యోతిరామ్ వెళ్లారు. కూతురిని తీసుకుని తిరిగి వస్తుండగా రోల్ మామడ బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బ్రిడ్జి రైలింగ్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీకూతుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తండ్రి జ్యోతిరామ్ మృతి చెందారు. కూతురు చారులత పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారులకు పక్కా ఇండ్లను నిర్మించి ఇచ్చింది. ఇందులో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గ్రామానికి చెందిన లబ్దిదారు ఎర్రోళ్ళ సాయిలు ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరయ్యారు. వారితో పాటు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సైతం పాల్గొని గృహప్రవేశం చేసి లబ్దిదారుకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి యువతికి డాక్టరేట్



ప్రజాపక్షం / మందమర్రి : మంచిర్యాల జిల్లా మందమర్రి దొర్లబంగ్ల ప్రాంతానికి చెందిన బాసాని మంజుల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ వంశీధర్ పర్యవేక్షణలో నేటి విద్యా వ్యవస్థ విద్యార్థుల్లో విలువల పెంపొందించడంలో దాని పాత్ర అనే అంశంపై ఆమె పరిశోధన నిర్వహించారు. విద్యా వ్యవస్థలో విలువల ప్రాధాన్యత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలను తన పరిశోధనలో విశ్లేషణాత్మకంగా వివరించారు. వివాహం అనంతరం భర్త సూర కృష్ణమాల్ (సబ్ ఇన్‌స్పెక్టర్) సహకారంతో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆచార్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల తోడ్పాటుతోనే ఈ విజయం సాధ్యమైందని డాక్టర్ మంజుల తెలిపారు. యువతి అరుదైన విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు ప్రగతి పత్రాలు

ప్రజాపక్షం/ బాల్కొండ : 2025 –26 విద్యా సంవత్సరం పూర్తి కావటంతో బాల్కొండలోని ఆయా పాఠశాలలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ కార్డు)లను గురువారం టీచర్స్ పేరెంట్స్ సమావేశంలో అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్‌కుమార్‌ల చేతుల మీదుగా విద్యార్థులకు పత్రాలను అందజేశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగిందన్నారు. సమావేశంలో వేసవిలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించామన్నారు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒకటే

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్: కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని స్పష్టమైందని అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పిసి ఘోష్ కమిషన్ పేరుతో రెండేళ్ల పాటు కాలయాపన చేసిందన్నారు. ఎన్నికలకు ముందర తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, హరీష్ రావును, కెటిఆర్‌లను అరెస్టు చేస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రాజెక్టు వ్యవహారంలో లక్షకోట్ల అవినీతికి పాల్పడిందని స్వయంగా కాంగ్రెస్ ఆరోపించి, ఇప్పుడేమో కోర్టులో 9 వేల కోట్ల అవినీతి జరిగిందంటూ పిటిషన్ వేయడం వెనక ఆంతర్యం ఏమిటో కాంగ్రెస్ పార్టీ తెలపాలన్నారు. అవినీతి పరులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అలాగే హైకోర్టు స్టే ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### ఎస్ఐ దుర్గం మహేందర్



ప్రజాపక్షం / వాంకిడి : వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వాంకిడి ఎస్ఐ దుర్గం మహేందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గోయాగాం రోడ్డులో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వేగ పరిమితి పాటించాలని, మొబైల్ ఫోన్లు వాడకూడదని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, స్థానిక యువత పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా విజయ్ కుమార్



ప్రజాపక్షం/ జన్నారం : జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్‌గా ఎం. విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే జీవితంలో మంచి స్థాయికి చేరుకుంటారని సూచించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, నూతన ప్రిన్సిపాల్ నాయకత్వంలో కళాశాల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థులు మరింత ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆయన మార్గదర్శకత్వం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తపాలాపూర్ పాఠశాలలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుక



ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండలంలోని తపాలాపూర్ ఉన్నత పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివిన విద్యార్థులకు గురువారం గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ సెరిమనీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి మాట్లాడుతూ సాధారణంగా విశ్వవిద్యాలయాలలో నిర్వహించే గ్రాడ్యుయేషన్ వేడుకలను పాఠశాలలో నిర్వహించడం విద్యార్థులకు ఉన్నత చదువులపై ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఇక్కడ నాణ్యమైన విద్యను అందించే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేసి, వేసవి సెలవుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, గోపాల్, రామారావు, శ్రీనివాస్, రేష్మా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్

ప్రజాపక్షం / మందమర్రి : నకిలీ లేదా నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ హెచ్చరించారు. మందమర్రి మండలంలో గురువారం వ్యవసాయ, పోలీస్ శాఖలు సంయుక్తంగా విత్తన దుకాణాలు, గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, నిల్వల వివరాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తన డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు. రైతులకు ప్రతి కొనుగోలుపై తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు కూడా అధీకృత డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని, లూజ్ లేదా అనధికార విత్తనాలు కొని నష్టపోవద్దని సూచించారు. నాసిరకం విత్తనాల వల్ల దిగుబడి తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, ఏఎస్ఐ అబ్దుల్ మజీద్ ఖాన్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం నిర్వహణను మెరుగుపర్చాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రభుత్వం, రెడ్‌క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలం రాంపూర్‌లో కొనసాగుతున్న వృద్ధాశ్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. వృద్ధాశ్రమంలో అందుబాటులోని సదుపాయాలు పరిశీలించారు. వృద్ధులు విశ్రాంతి తీసుకునే గదులలో వసతులు గమనించిన కలెక్టర్, కూలర్లు, టెలివిజన్ వంటి సదుపాయాలు లేకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే వాటిని సమకూర్చాలని రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులను ఆదేశించారు. ఆశ్రమంచుట్టూ ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలను శుభ్రం చేయించాలని స్థానిక అధికారులకు సూచించారు. కిచెన్‌లో ఆహార పదార్థాలు, వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. కాలపరిమితి ముగిసిన పలు సరుకులు ఉండటాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పంగిడిమాధారలో మెగా వైద్య శిబిరం



ప్రజాపక్షం / తిర్యాణి : తిర్యాణి మండలంలోని పంగిడిమాధార గ్రామపంచాయతీలో గురువారం నాలుగు గ్రామపంచాయతీల ఉమ్మడి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిన్నెదరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఈ ఉచిత టీబీ పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. హ్యాండ్ హోల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ప్రజలకు ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ టీబీ సంక్రమణ వ్యాధి అని, ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపిస్తుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రివేళల్లో చెమటలు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా ఎక్స్‌రే, తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరు నెలల పాటు క్రమంగా మందులు వాడితే టీబీని పూర్తిగా నయం చేయవచ్చని వివరించారు. గ్రామంలోనే ఎక్స్‌రే శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తురం గోపాల్, ఆత్రం రాధాబాయ్, కోవా దేవేంద్రబాయి, మాడావి కమలాబాయి, డాక్టర్ అక్షిత్, సూపర్వైజర్ ప్రమీల, రమేష్, లతాశ్రీ, సంతోష్, వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శులు సురేష్, నాగేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సారంగపల్లి యువకుడికి డాక్టరేట్



ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన రామగిరి శేఖర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సాధారణ రైతు కూలీ కుటుంబానికి చెందిన లింగయ్య, రత్న దంపతుల కుమారుడైన శేఖర్ పట్టుదలతో చదివి ఈ ఉన్నత విజయాన్ని సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ ఆర్ వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో శేఖర్ తన పరిశోధనను పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ రిటైల్‌లో కన్స్యూమర్ డ్యూరబుల్ ఫైనాన్స్ పాత్ర అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. పేదరికంలో ఉన్నా అసాధారణ లక్ష్యాన్ని సాధించిన శేఖర్ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

### సింగరేణి డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఇందారం ఉపరితల గనిని సింగరేణి డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు. ఐకే ఓసీలోని క్వారీ, పని ప్రదేశాలను పరిశీలించిన ఆయన ఓబీ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పనితీరును సమీక్షించారు. నూతన ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గనిలో ప్రతిరోజూ 1200 టన్నుల బొగ్గు ఉత్పత్తి, 5 వేల టన్నుల ఓబీ తొలగింపు జరగాలని స్పష్టం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత కార్యకలాపాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జీఎం కె రాజేందర్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, మేనేజర్ శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, రక్షణ అధికారి మహేష్, రామా నాయుడు, రాంమోహన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్ గ్రామీణ మండలం, డ్యాంగాపూర్ ప్రభుత్వ బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ కు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలోని సరస్వతీ అమ్మవారి విగ్రహానికి కలెక్టర్ అధికారులు, పోషకులు కలిసి పూజలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించుకుటున్నామని అన్నారు. పోషకులు, తల్లిదండ్రుల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశాల వల్లనే పాఠశాల ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల ప్రగతి వివరాలు కూడా ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులకు తెలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు తల్లిదండ్రులు కలవడం వల్ల పాఠశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్థులు అందరూ సెలవులు ముగియగానే సమయానికి పాఠశాలకు రావాలని అన్నారు. తల్లిదండ్రులు ఈవిషయంలో చొరవ చూపాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రహరీ గోడ సమస్య తొలగిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల నీటి సౌకర్యానికి బోరు వెస్తామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు అన్ని నైపుణ్యాలు, అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లలందరూ చదువులు , ఆటల్లో అద్భుత ప్రతిభ చాటుతున్నారని సంతోషం



వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు వార్షిక ప్రగతి నివేదికలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులకు శాలువాతో సత్కరించి, బహుమతులు , జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ, డి.ఇ.ఓ. భోజన్న, సిపిఓ జీవరత్నం , తహసిల్దార్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, గ్రామ సర్పంచవ, ఉప సర్పంచులు నవీనవ, హరీష్ , ఇతర అదికారులు, విద్యార్థుల పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, మాజీ సిఎం కేసీఆర్ , హరీష్‌రావులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎంకి గట్టి చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.వేల్పూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగంపేట్ శేఖర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ రాజా పూర్ణనందం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. గత రెండున్నర సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఈ తీర్పు పూర్తిగా ఖండించిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ ప్రజలకు, రైతులకు అసలు నిజం తెలిసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటివరకు మొత్తమైనా ఖర్చు సుమారు రూ.94 వేల కోట్లు అయితే లక్ష కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారి చేయటం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని అందులో 21 పంపు హౌస్‌లు, 15 సబ్‌స్టేషన్లు, రిజర్వాయర్లు, వందల కిలోమీటర్ల సొరంగాలు, వేల కిలోమీటర్ల కెనాల్స్, పిల్లకాలువలు, విజయవంతంగా కేసీఆర్ నిర్మించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగానే ఎస్సారెస్పీ పునరుజ్జీవం (కాళేశ్వరం రివర్స్ పంపింగ్) ప్రాజెక్టు నిర్మించారన్నారు. ఈ ప్రాజెక్టుతోనే ఇటీవల జనవరి, ఫిబ్రవరిలో కాకతీయ కాలువ, వరద కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిన సందర్భంలో బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడగలిగామని తెలిపారు . బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి చొరవతో రివర్స్ పంపింగ్ ద్వారా రైతులకు నీరందించగలిగామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన రివర్స్ పంపింగ్ లేకుంటే వరద కాలువకు నీళ్లు ఎక్కడ నుండి వచ్చేవో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పగలుగుతారా అని ప్రశ్నించారు. కేవలం కేసీఆర్‌ను బద్నాం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగం చేస్తోందని విమర్శించారు. మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినప్పటికీ వాటిని మరమ్మతు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం



కాంగ్రెస్, బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నాయని విమర్శించారు. ఘోష్ కమీషన్ నివేదికను కోర్టు తిరస్కరించటంతో కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైందని తెలిపారు. ఈ తీర్పును తెలంగాణ రైతాంగ విజయంగా స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకరావలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కల్లెడ ఏలియా, రేగుల్ల రాములు, సత్యం, దయాకర్, రవి, సుంకరి రాములు, మోహన్‌దాస్, అశోక్ పాల్గొన్నారు.

# దొడ్డు వడ్లు ఎవరికీ అమ్ముకోవాలే..?

## దొడ్డు వడ్ల కొనుగోలులో సందిగ్ధం

## ఆందోళనలో మోర్తాడ్ రైతాంగం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుందని ఆశించిన అన్నదాతకు మళ్లీ ఎదురుచూపులే మిగిలాయి. యాసంగి సీజన్‌లో పండించిన దొడ్డు రకం వడ్లను కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవడం లేదంటూ రైతులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంతో పాటు పలు మండలాల్లో జటిలమవుతోంది.

### సన్నాలకు భయపడి.. దొడ్డు రకాల వైపు..

సాధారణంగా వేసంగి కాలంలో సన్న రకం వరి సాగు చేస్తే చీడపీడల తాకిడి ఎక్కువగా ఉంటుందని, పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గుతుందని రైతులు భావిస్తారు. చీడపీడల తక్కువ ప్రభావం తక్కువగా ఉండి దొడ్డు రకం వడ్లకు రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ధాన్యం పండుతుందనే ఆశతో రైతులు వీటిని సాగు చేశారు. కానీ, తీరా పంట చేతికొచ్చాక ఐకేపీ, సోసైటీ కేంద్రాలు దొడ్డు వడ్లను కొనుగోలు చేయడానికి నిరాకరిస్తుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

### నూర్పిడి చేసి పది రోజులు దాటినా...

మోర్తాడ్ మండలంలో పరిస్థితి దారుణంగా ఉంది. ఓ



రైతు ఈ నెల 13వ తేదినే తన పంటను నూర్పిడి చేసి ధాన్యం కుప్పలతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి చూస్తున్నాడు. పది రోజులు గడుస్తున్నా.. ఇంత వరకు కేంద్రాల నిర్వహకులు ధాన్యం వైపు చూడకపోవడం గమనార్హం. చీడపీడల భయంతో దొడ్డు వడ్లు వేస్తే, ఇప్పుడు ప్రభుత్వం కొనడం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రోడ్ల పాటు చేయాలా..? అని రైతులు వాపోతున్నారు.

### అధికారుల స్పందన కరువు..

పక్కనే ఉన్న సన్న వడ్లను కొంటున్న అధికారులు దొడ్డు రకం విషయంలో మాత్రం కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షం వస్తే ధాన్యం తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి దొడ్డు వడ్లను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. వేసంగిలో సాగు చేయడం రైతు తప్పా..? లేక విధానపరమైన నిర్ణయాల వల్ల రైతులు బలి కావాలా..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మోర్తాడ్ మండలంతో పాటు పలు మండలాల్లో రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

# జన గణన విధులు పక్కాగా నిర్వహించాలి

## తహసీల్దార్ దత్తాత్రి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన(2027) పక్రియను ఎడపల్లి మండలంలో ఎటువంటి లోపాలు లేకుండా, పకడ్బందిగా నిర్వహించాలని తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. మొదటి దశ గృహాల జాబితా, గృహ వసతుల గణనపై ఎన్యుమారేట్లకు ఎడపల్లి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ.. రెండవ విడత శిక్షణ కార్యక్రమాలలో జనగణన డేటా సేకరణపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బంది బాధ్యతయుతంగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షకులకు డిజిటల్‌గా జన గణన కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు, యాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా తెలియచేసేందుకు జనగణన ట్రైనర్స్ శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని తెలిపారు. పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ ఉంటాయన్నారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా నిర్వహించడం , డేటా ఎంట్రీ, సర్వర్‌కు లింక్ చేయడం నేర్చుకోవాలన్నారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్క్, క్షేత్రస్థాయిలో సందేహాల నివృత్తికి ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అడిషనల్ చార్జ్ ఆఫీసర్, ఎంఈఓ గాలప్ప, సెన్సస్ ఛార్జ్ ఇందు, ట్రైనర్ లు బస్వంత్, మాణిక్యం, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోధన్ రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన హైదరాబాద్ డిఆర్ఎం

**ప్రజాపక్షం/బోధన్:** హైదరాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) సంతోష్ కుమార్ వర్మ బోధన్ రైల్వే స్టేషన్‌లో సమగ్రమైన ఉన్నత స్థాయి తనిఖీని నిర్వహించారు. సాంకేతిక నిపుణులు, వివిధ విభాగాల అధిపతుల బృందంతో కలిసి వచ్చిన డిఆర్ఎం స్టేషన్ మౌలిక సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యాలు, గూడ్స్ యార్డ్ పనితీరు, భద్రతా అంశాలపై ప్రదానంగా దృష్టి సారించారు. స్టేషన్ యొక్క కార్యాచరణ సంసిద్ధతను అంచనా వేయడం, గూడ్స్ యార్డ్ కోసం వ్యూహాత్మక పునర్నిర్మాణ ప్రణాళికను రూపొందించడం ఈ పర్యటన యొక్క ప్రధాన ఉద్దేశ్యం. డివిజన్ యొక్క సరపరా గొలుసు సామర్థ్యాలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సరుకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చడం కోసం అధికారులు ప్రస్తుతం ఉన్న ట్రాక్ లేఅవుట్‌లను, అందుబాటులో ఉన్న భూమిని పరిశీలించి బ్లూప్రింట్‌ను సిద్ధం చేశారు. ఈ చొరవ ద్వారా నిత్యావసర వస్తువుల రవాణాను క్రమబద్ధీకరించడం, ఈ ప్రాంతంలోని స్థానిక పరిశ్రమలు, వ్యవసాయ వాణిజ్యానికి బోధన్‌ను కీలకమైన లాజిస్టిక్స్ నోడ్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పిటివి దుర్గా ప్రసాద్, బి.హేమ నాయక్, ఆర్ ప్రశాంత సాయి కృష్ణ, కె.విజయ్ కుమార్, శశాంక్ నామ్‌దేవ్, ఎమ్ లక్ష్మీ నారాయణ, వి.విద్యాధర్, అనిరుధ్ పమార్, సృజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## నీటి సరఫరా మెరుగుపర్చడానికి గేట్ వాల్ బిగింపు



ప్రజాపక్షం / ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామంలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచే దిశగా కీలక చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఏలాంటి అసౌకర్యం లేకుండా తాగునీరు అందించేందుకు నూతన గేట్ వాల్‌ను సర్పంచ్ ఈదుల తిరుపతి ఆధ్వర్యంలో బిగించారు. ఇవాల బిగించడం వలన గ్రామ ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా ఏలాంటి అంతరాయం లేకుండా మీరు ప్రతి ఇంటికి వచ్చే అవకాశం ఉందని గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. గేటు వాల్ బిగింపు ద్వారా నీటి లీకేజీలను నివారించడంతో పాటు, నీటి సరఫరా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ తక్కల్ల ర్య, రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజ శేఖరవ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రం ఏర్పాటు



ప్రజాపక్షం / లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామ రైతులు దాదాపు 50మందితో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి అభిలాషా అభినవ్ గారిని కలిసి పుస్పూర్ గ్రామంలో సుమారుగా 4 వేల ఎకరాల మొక్కజొన్న పంట ఉన్నందున మా గ్రామానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నర్సయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మూగబోయిన పెట్రోల్ బంకులు

### వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు

ప్రజాపక్షం / ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌లో గత రెండు రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరతతో పెట్రోల్, డీజిల్ కొరతతో పెట్రోల్ బంకులన్నీ మూగబోయాయి. మండల కేంద్రంలో దాదాపు 4 పెట్రోల్ బంకులున్నా ఎక్కడ స్టాక్ లభ్యంగా లేదు. ఏ బంకులో చూసినా నో స్టాక్ బోర్డులు వెలసి ఉన్నాయి. ఒక వైపు ఆర్టీసి బస్సులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటే మరో వైపు పెట్రోల్, డీజిల్ కొరతతో రెండింతలు ఇబ్బందులు పెరిగాయి. నెల రోజుల నుండి గ్యాస్ కొరత ఏర్పడి ఇప్పుడు అది కూడా కరువు దిశగా మారుతుందేమోనని పరిస్థితులు ఇబ్బందులు కలిగించే ఘంటికలను సూచిస్తున్నాయి. ఒక దాని వెనుక ఒకటి ప్రజలకు ఇబ్బందులు కలిగే పరిస్థితులు మారుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఏమి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

# బస్సు బందుతో ప్రయాణికులకు మొదలైన ఇబ్బందులు




ప్రజాపక్షం / ముథోల్ : రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికులు చేపట్టిన బస్సు బందుతో ప్రయాణికులకు ఇబ్బందులు మొదలయ్యాయి. మండల కేంద్రమైన ముథోల్ లోని ప్రయాణ ప్రాంగణంలో రోజు ఎన్నో బస్సులు వస్తూ పోతూ ఉండేవి, బుధవారం నుండి చేపట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారంతో రెండవ రోజు కావడం ప్రయాణ ప్రాంగణంలో బస్సులు రాకపోవడంతో ప్రయాణ ప్రాంగణమంతా వెలవెల బోయింది. కొన్ని ప్రైవేటు బస్సులు నడవడంతో ఎంతో కొంత మంది ప్రయాణికులు బస్టాండ్లలో తమ ప్రాంతానికి వెళ్ళే బస్సుల కోసం గంటల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీన్ని అవకాశంగా మలుచుకొని పెద్ద మొత్తంలో ప్రైవేటు వాహనాలు నడిచి తమకొచ్చినట్లుగా టికెట్టు రేట్లు పెడుతూ లాభార్జనగా మార్చుకుంటున్నారు. ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ఆర్టీసీ కంటే అధికంగా వారనుకున్నంత చార్జీలు వసూలు చేసుకుంటున్నారు. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరీ ప్రభుత్వం ఆర్జీసీ కార్మికుల సమ్మె ఇలాగే కొనసాగితే సామాన్య ప్రజల పరిస్థితి చాలా ఆగమ్యగోచరంగా మారనుందని స్పష్టం . దీంతోపాటు పెట్రోలు, డీజిల్ కొరతతో కొందరికి స్వంత వాహనాలున్న ఇతర ప్రాంతాలకు విధులు నిర్వహించడానికి వెళ్లేందుకు కష్టంగా మారింది. ఇటు ఓ పక్క బస్సులు బందుండడం మరో పక్క పెట్రోలు, డీజిల్ కొరతలు కొనసాగడం ౹సజలందరికి చేదు వార్తే! మరీ ఫ్రభుత్వాలు ప్రజల కొరకు అనువైన మార్గాలను అనుసరిస్తూ వారికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోకపోతే ప్రజల పరిస్థితి దుర్భరంగామారడం నిశ్చితం.

# వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి ఉత్సవాలు



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలో అత్యంత వైభవంగా నర్వహిం్చనున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జతయంతి ఉత్సవాలకు సంబంధించి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. పురస్కరించుకొని నిర్మల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆమెడ శ్రీధర్ గుప్త గారి నేతృత్వంలో ఆదివారం పట్టణంలోని పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికలను ఈందజేశారు. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణ వైస్ చైర్మెన్ శ్రీ అప్పాల గణేష్ గారిని, అడిషనల్ ఎస్పీ శ్రీ ఉపేందర్ రెడ్డి గారిని, అలాగే టౌన్ సిఐ శ్రీ సమ్మయ్య గారిని ప్రత్యేకంగా కలిసి అమ్మవారి జయంతి ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించి వారిని ఆహ్వానించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ , ఈ ఆద్యాత్మిక వేడుకలను విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం కార్యదర్శి గంప అనీల్, కోశాధికారి పొలిశెట్టి శైలేష్ తో పాటు లింగంపల్లి లక్ష్మీ నారాయణ, పాల్దె మహేందర్, చిన్నవార్ పూర్ణేందర్, పడిగెల శివ, వావిలాల మారుతి మరియు గందె క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొని ఉత్సవ ఏర్పాట్లపై చర్చించారు.

# గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

### జిల్లా సంక్షేమ అధికారిణి వినూత్న

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : గర్భిణీలు , బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులు పోషక విలువలు గల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గుర్తించాలని జిల్లా సంక్షేమ అధికారిణి వినూత్న సూచించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం మోచి గల్లీలోని సంఘ భవనంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### వేడుకగా సీమంతాలు, అన్న ప్రాశనలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినూత్న గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు అన్న ప్రశాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం కోసం తల్లీ బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్‌వాడిల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### 1000 రోజుల ప్రాముఖ్యత :

స్థానిక వార్డు కౌన్సిలర్ కత్తి నరేందర్ మాట్లాడుతూ, శిశువు జన్మించిన నాటి నుండి మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కాలంలో అందించే పోషణే పిల్లల భవిష్యత్తు ఎదుగుదలకు పునాధి అని ఆయన పేర్కొన్నారు.

# నిర్మల్ రోడ్లపై ట్రాఫిక్ నరకం!

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : ఆర్టీసి కార్మికుల సమ్మె ప్రభావంతో నిర్మల్ పట్టణం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. ఒకవైపు సమ్మె కారణంగా ప్రజలు రవాణా సౌకర్యాల కోసం అల్లాడిపోతుంటే, మరోవైపు పట్టణంలోని ప్రధాన రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయి అస్తవ్యస్తంగా మారాయి. వీరికి తోడు ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలు ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపైకి రావడంతో ప్రయాణికులకు నానా సంకటంగా మారింది. ముఖ్యంగా బస్టాండ్ ప్రాంతం నుండి ప్రధాన చౌరస్తా వరకు ట్రాఫిక్ వ్యవస్థపూర్తిగా కుప్పకూలిపోయింది. రోడ్లపై వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నా వాటిని క్రమబద్ధీకరించాల్సిన ట్రాఫిక్ పోలీసులు కనీసం సిగ్నల్స్ వద్ద కూడా కనిపించకపోవడంపై పట్టణ ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనదారులు ఒకరిని మించి ఒకరు ముందుకు వెళ్ళే ప్రయత్నం చేస్తుడటంతో నిత్యం ఏదో ఒక చో చిన్నపాటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సిగ్నల్ వ్యవస్థ పనిచేస్తున్నా నియంత్రించే వారు లేకపోవడంతో ఎవరి ఇష్టం వారిదే అన్నట్లుగా పరిస్థితి తయారైంది.



### అక్రమణల గుప్పిట్లో రహదారులు

ఈ ట్రాఫిక్ గందరగోళానికి ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలు కూడా తోడ్పోవ్వడం గమనార్హం. బస్టాండ్ సమీపంలోని రోడ్లపైనే పండ్ల దుకాణాలు, తోపుడు బండ్లు యదేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నా అధికారులు వాటిని తొలగించడంలో ఘోరంగా విఫలమయ్యారు. రహదారిపై సగం దరం వరకు ఈ దుకాణాలు ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఉన్నతాధికారులు కార్యాలయానికి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్ సమస్యలను గమనించాలని ప్రజలు కోరుతున్నారు.

## గాంధీ మెడికల్ కాలేజి స్నాతకోత్సవానికి మంత్రి దామోదర రాజ నర్సింహా



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : గాంధీ మెడికల్ కళాశాల 68వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకొని మే 1న నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాని హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జూడా నాయకులు డాక్టర్ అజయ్ కుమార్ గౌడ్, డాక్టర్ ఐజాక్ న్యూటన్ , నిర్మల్ పట్టణానికి చెందిన డాక్టర్ శ్రీరాముల తేజతో పాటు వైద్యులు డా|| హర్షవర్ధన్, డా|| హర్షితా రెడ్డి, డా|| ప్రణీతవ, డా|| నిఖిలవ, డా|| హిమజ, డా|| గీతిక తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాకవ్ట రీజినల్ ప్రెసిడెంటవగా వాడేకర్ లక్ష్మణ్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : విశాఖపట్టణంలో జరిగిన ఇంపాక్ట్ ఇంటర్‌నేషనల్ ట్రైనర్ కాన్ఫరెన్స్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల రీజినల్ ప్రెసిడెంట్ 13 గా నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షులు, ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ వాడేకర్ లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు, నేషనల్ ప్రెసిడెంట్ కె.మాధవి తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఆయ నియామక పత్రాన్ని అందుకున్నారు. గత కొన్నేళ్లుగా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణనిస్తూ, సామాజిక సేవలో ముందుంటున్న లక్ష్మణ్ కృషికి గుర్తింపుగా ఈ బాధ్యత దక్కింది. యువతలో సానుకూల మార్పు కోసం మరింతగా శ్రమిస్తానని తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల జిల్లాలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వాసవి విద్యార్థిని న్యసాహసం —15 డిగ్రీల చలిలో ఆఫర్వాత్ పర్వతంపై నృత్యం



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : నిర్మల్ లోని వాసవి పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని వరేణ్య అసాధారణ ప్రతిభను చాటింది. జమూ కాశ్మీర్‌లోని గుల్మార్గ ప్రాంతంలో గల అపర్వాత్ పర్వతంపై మైనస్ 15 డిగ్రీల గడ్డకట్టే చలిలో ఆమె ఆద్భుతమైన నృత్య ప్రదర్శననిచ్చింది. మంచు కొండలపై ఈ చిన్నారి చేసిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థిని ప్రతిభను గుర్తిస్తూ వాసవి పాఠశాల యాజమాన్యం ఆమెను ఘనంగా సత్కరించింది. పాఠశాల కరస్పాడెంట్ పోతారెడ్డి మాట్లాడుతూ , ఇంతటి కఠినమైన వాతావరణంలో విద్యార్థిని ప్రదర్శన ఇవ్వడం గర్వకారణమని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ పోతారెడ్డి , ప్రిన్సిపాలవ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని వరేణ్యకు శాలువా కప్పి మెడల్‌తో అభినందించారు.

## పని చేసిన చోటికి ప్రజా ప్రతినిధిగా

ప్రజాపక్షం / ఖానాపూర్ : ఇటీవల ఖానాపూర్ మున్సిపల్ 5వర్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన మేసు పోసమ్మకు ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల ఇంద్రానగర్ ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్‌గా స్కూల్‌కి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. స్కూలు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు షరీఫా, ఉపాధ్యాయురాలు షరీఫా, షోభా, అంగన్‌వాడి టీచర్ పుష్ప, సిబ్బంది గంగవ్వ, బట్టి లక్ష్మీ , కోంపల్లి లక్ష్మీ, నేత నర్సమ్మ నాయకులు మేస సతీషవ ద్యావతి దామోధర్, కోంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.